ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.06.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరినున్న  నేపథ్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.  వివిధ దేశాల అధినేతలు ఈ కార్యక్రమానకి హాజరవుతారు.
2. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని  లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా  విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ  తీర్మానం చేసింది.
3. 2024 నీట్ పరీక్షలో మొత్తం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేవని జాతీయ పరీక్ష సంస్థ ఎన్టిఏ స్పష్టం చేసింది.
4. ఒడిశాలో ఎల్లుండి జరిగే మొట్టమొదటి బిజెపి ముఖ్యమంత్రి  ప్రమాణ స్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**PM- SWEARING-IN:**

కేంద్రంలో  కొత్త ప్రభుత్వం  కొలువు తీరనున్న నేపధ్యంలో అధికారులు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు   చేస్తున్నారు.   రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా ఆహ్వానించారు. రేపు  సాయంత్రం 7 గంటల 15 నిమిషాలకు రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమం   జరుగుతుంది. ప్రధానమంత్రి ,  మంత్రి మండలి  సభ్యుల చేత రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. నరేంద్రమోదీ నిన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించారు. అంతకు ముందు  బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా నేతృత్వంలో ఎన్డీఏ బృందం రాష్ట్రపతిని కలిసి  నరేంద్రమోదీ పేరును ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తు లేఖను అందజేశారు. ఎన్డీఏ లోని  వివిధ పార్టీలు తమ తమ మద్దతు లేఖలను

కూడా రాష్ట్రపతికి అందజేశాయి. దేశం నలుమూలల నుంచి నాయకులు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీకి చేరుకుంటున్నారు. శ్రీలంక అధ్యక్షుడు రణీల్ విక్రమ్ సింఘే , మాల్దీవ్స్ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముయిజు , సీషెల్స్ ఉపాధ్యక్షులు అహ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా, మారిషస్ ప్రధానమంత్రి ప్రవింద్ కుమార్ జగన్నాధ్, నేపాల్ ప్రధానమంత్రి పుష్పకమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధానమంత్రి షేరింగ్ తోబ్గే ప్రమాణస్వీకారానికి హజరవుతారని విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**BANGLADESH PM ARRIVAL**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, నూతన మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవం కోసం బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆమెకు విదేశాంగ మంత్రిత్వ శాఖలోని ఓవర్సీస్ ఇండియన్ అఫైర్స్ కార్యదర్శి ముక్తేష్ పరదేశి స్వాగతం పలికారు. భారత్ కు అత్యంత విలువైన భాగస్వాములలో ఒకరైన బంగ్లాదేశ్ ప్రధానమంత్రి సందర్శన భారత్-బంగ్లాదేశ్ సన్నిహిత, గాఢ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

**CWC-MEET:**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీని లోక్ సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విస్తృత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేసింది. కమిటి సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ రాహుల్ గాంధి నాయకత్వంలో ఒక ధృడమైన , అప్రమత్తమైన ప్రతపక్షాన్ని నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు CWC సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ... నూతన పార్లమెంట్ సభ్యులు అందరిని అభినందించారు. విపత్కర పరిస్థితుల మధ్య కాంగ్రెస్ అభ్యర్థులు పోరాడి విజయం సాధించారని కొనియాడారు. న్యాయ్ యాత్ర మొదలైన మణిపూర్ లో ఉన్న రెండు సీట్లనూ కాంగ్రెస్ గెలుచుకుందని ,

అస్సాం, మేఘాలయ, నాగాలాండ్ లో కూడా గెలుపు సాధించిందని ఖర్గే అన్నారు. దేశ వ్యాప్తంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు లభించిదని ఆయన అన్నారు. కూటమిలో ఇతర పార్టీలతో పార్లమెంట్ లోను, బయట కూడా కలిసి పనిచేస్తామని ఖర్గే అన్నారు. పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధి , రాహుల్ గాంధి, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి వాద్రా , తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NSD

**REV NTA- NEET**

జాతీయ పరీక్షల సంస్థ , NTA నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్ ( NEET-UG) 2024 ప్రక్రియ మొత్తం చాలా పారదర్శకంగా జరిగిందని దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేవని స్పష్టం చేసింది. కాగా నీట్ పరీక్షని మే 5న నిర్వహించి, ఈనెల 4న ఫలితాలు విడుదల చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన సమస్యలపై న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఎన్టీఏ డైరెక్టర్ జనరల్, సుబోధ్ కుమార్ సింగ్, పేపర్ లీక్ జరగలేదని చెప్పారు. నీట్ పరీక్షకు సంబంధించిన అంశం ఆరు కేంద్రాలకు మాత్రమే పరిమితమని సమయం కోల్పోయిన 1,600 మంది అభ్యర్థులకు సంబంధించినదని ఆయన అన్నారు. ఈ 1,600 మంది అభ్యర్థుల ఫిర్యాదులను విశ్లేషించేందుకు ఎన్టీఏ హైపవర్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. UPSC మాజీ ఛైర్మన్ నేతృత్వంలోని ప్యానెల్ ఒక వారంలోపు తన సిఫార్సులను సమర్పించిన, తర్వాత NTA తదుపరి నిర్ణయం తీసుకుంటుందని. బాధిత అభ్యర్థుల ఫలితాలు అడ్మిషన్ ప్రక్రియపై ప్రభావం చూపబోవని కూడా సుబోధ్ కుమార్ చెప్పారు.

NSD

**PM-DENMARK**

డెన్మార్క్ ప్రధానమంత్రి మెట్టె ఫ్రెడరిక్‌సెన్‌పై జరిగిన దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఖండించారు. డెన్మార్క్ ప్రధాన మంత్రి పై జరిగిన దాడి వార్తతో తాను తీవ్ర ఆందోళనకు గురవుతున్నానని మోదీ సామాజిక మాధ్యమం పోస్ట్ లో పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం

బాగుండాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. నిన్న సాయంత్రం సెంట్రల్ కోపెన్‌హాగన్‌లో డెన్మార్క్ ప్రధానమంత్రిపై ఒక వ్యక్తి దాడి చేసిన తర్వాత ఆయన ఈ ప్రకటన చేశారు.

NSD

**ODISHA-CM-SWEARING IN**

ఒడిశాలో ఎల్లుండి మొట్టమొదటి బిజెపి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదే రోజు ఉదయం బీజేపీ శాసనసభా పక్ష సమావేశం అనంతరం భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. అయితే, కొత్త ముఖ్యమంత్రి పేరును బిజెపి ఇంకా ఖరారు చేయలేదు. ఢిల్లీలోని పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ విషయమై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇద్దరు పార్టీ కేంద్ర పరిశీలకుల సమక్షంలో నాయకుడిని అధికారికంగా ఎన్నుకునేందుకు 78 మంది సభ్యులతో కూడిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. కాగా ముఖ్యమంత్రి పదవికి ఎంపిక విషయంలో పలువురు పేర్లు ప్రచారంలో ఉన్నాయి. వారిలో ఆరుసార్లు ఎంపీగా ఎన్నికై కేంద్ర మాజీ మంత్రి జువల్ ఓరమ్ , సీనియర్ బీజేపీ నాయకుడు , ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్ , కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు సురేష్ పూజారి , మోహన్ చరణ్ మాఝీ , జమ్మూ కాశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ గా పనిచేసిన మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గిరీష్ చంద్ర ముర్ము పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

NSD

**RAMOJI RAO:**

మీడియా దిగ్గజం రామోజీ రావు అంత్యక్రియలు రేపు రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ లోని రామోజీ ఫిల్మ్ సిటిలో ప్రభుత్వ లాంఛనాలతో జరుగుతాయి. రామోజీ ఫిల్మ్ సిటి రూపకర్త, ఈటివి నెట్ వర్క్ అధినేత 87 ఏళ్ల రామోజీ రావు అనారోగ్యంతో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు మరణించారు. ఈనాడు గ్రూప్ ఛైర్మన్ అయిన రామోజీ రావు పార్థివ దేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**FISH PRASADAM:** బత్తిని కుటుంబం ఏటేటా ఇచ్చే చేప ప్రసాదం కార్యక్రమం వార్షిక పంపిణీ ఈ ఉదయం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో ప్రారంభమైంది. 24 గంటల పాటు జరిగే ఈ చేప మందు పంపిణీ కార్యక్రమం రేపు ఉదయం 10 గంటల వరకు కొనసాగుతుంది. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉబ్బసంతో బాధపడే రోగులకు ఈ ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. 2023లో దాదాపు రెండు లక్షల మంది చేప ప్రసాదం స్వీకరించగా, ఈ సంఖ్య మరింతగా పెరుగుతుందని నిర్వాహకులు అంటున్నారు.

MIDDAY

**UTTARAKHAND-PARADE**

డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ శిక్షణ సంస్థ (ఐఎంఏ)లో ఈరోజు జరిగిన ప్రతిష్టాత్మక పాసింగ్-అవుట్ పరేడ్‌లో భారత సైన్యంలో 355 మంది యువ అధికారులు చేరారు. ఈ వేడుక భారత సైన్యంలోని గౌరవప్రదమైన ర్యాంక్‌లలో వారి చేరికను సూచిస్తుంది. GOC నార్తర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ MV సుచీంద్ర కుమార్ గౌరవ వందనం స్వీకరించగా , వేడుకను ఘనంగా నిర్వహించారు. సాంకేతిక పరిజ్ఞాన పురోగమనంతో ఆధునిక వ్యూహాల ద్వారా రూపొందించిన యుద్ధ విధానాల స్వభావాన్ని ఆయన నొక్కి చెప్పారు.

NSD

**CGI JAFFNA YOGA**

శ్రీలంకలోని జాఫ్నాలోని భారత రాయబార కార్యాలయం ఆరోగ్యకరమైన జీవితం కోసం థెరప్యూటిక్ యోగాపై ప్రత్యేక కార్యశాలను ఏర్పాటు చేసింది. జఫ్నాలోని ప్రధాన కార్యదర్శి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత కాన్సుల్ జనరల్ సాయి మురళి, అలాగే ఉత్తర ప్రావిన్స్ ప్రధాన కార్యదర్శి ఎల్. ఇళంగోవన్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

NSD

**YATRA:**

అయోధ్య కాశీకి వెళ్లే భారత్ గౌరవ పుణ్యక్షేత్ర యాత్ర ఈరోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రారంభమైంది. ప్రత్యేక పర్యాటక స్థలాలను ఇతివృత్తంగా తీసుకొని నడిపే టూరిస్ట్ సర్క్యూట్ రైలు సేవ అయినా భారత గౌరవ యాత్రను భారతదేశంలో సుసంపన్నమైన , సాంస్కృతిక వారసత్వాన్ని అత్యద్భుతమైన చారిత్రక ప్రదేశాలను ప్రముఖంగా చూపేందుకు భారత రైల్వేలు ప్రారంభించాయి. ఇంతవరకు రైలు ప్రయాణికులు ఈ సేవను ఎంతగానో ఆదరించారు . 19వ భారత గౌరవ రైలు సికింద్రాబాద్ నుంచి దినేష్ చుట్కి , సాధన చుట్కి జెండా ఊపి ప్రారంభించగా తన ప్రయాణాన్ని ప్రారంభించింది.

PN

**T20 CRICKET WORLD CUP 2024**

T20 ప్రపంచకప్ 2024లో భారత్ , పాకిస్థాన్ జట్లు న్యూయార్క్ లోని నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో గ్రూప్ A మ్యాచ్‌లో రేపు తలపడనున్నాయి. కాగా ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రేపు రాత్రి 8 గంటలకు జరుగుతుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్ మొదటి మ్యాచ్ లో ఐర్లాండ్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించిం ది. పాకిస్తాన్ డల్లాస్‌లో అమెరికా జట్టుతో జరిగిన మ్యాచ్లో అనూహ్యంగా సూపర్ ఓవర్ లో ఓటమిపాలైంది . దీంతో సూపర్ 8 దశకు చేరుకోవడానికి ఆదివారం నాటి మ్యాచ్ కీలకంగా మారింది.

NSD

NTA- NEET

The National Testing Agency, NTA has said that the whole process of the National Eligibility-cum-Entrance Test (NEET-UG) 2024 has been very transparent and the integrity of the examination throughout the country was not compromised. The examiantion was held on 5th of May and the result was declared on 4th of this month. Addressing media in New Delhi over the issues raised by the candidates, Director General, NTA Subodh Kumar Singh said that there was no paper leak. He said, the issue concerning the NEET exam is related to six centres and 1600 candidates who have lost their time due to wrong distribution of question paper. He said, the NTA has formed a high powered committee to analyze the grievances of the these one thousand 600.

EVE. CWC-MEET

The Extended Congress Working Committee (CWC) has unanimously passed a resolution requesting Rahul Gandhi to assume the role of Leader of the Opposition in the Lok Sabha. Addressing a press conference following the CWC meeting in New Delhi today, Senior Congress leader K.C. Venugopal said that the CWC believes Rahul Gandhi's leadership will build a strong and vigilant opposition.

(Byte-K.C. Venugopal)

Senior Congress leader Jairam Ramesh added that the recent elections serve as a booster dose for the Congress party. He noted that the party will conduct a thorough analysis of its election performance at state level.

Earlier, in the opening remarks at the meeting of the extended Congress Working Committee, Congress President Mallikarjun Kharge congratulated all the newly elected members of the Congress who fought and won the elections despite adverse circumstances. He said, in Manipur, from where Nyay Yatra started by the Congress, it won both the seats and also got seats in Nagaland, Assam, Meghalaya. He said that across the country, Congress party got immense support from the people for saving democracy and the Constitution. Mr Kharge said that together with I.N.D.I.A bloc partners, the party will work unitedly and together in and outside Parliament. Senior party leaders Sonia Gandhi, Rahul Gandhi and party General secretary Priyanka Gandhi Vadra and other party leaders were present in the meeting.

<>

UTTARAKHAND-PARADE

The Indian Army has got 355 young officers in a prestigious passing-out parade held at the Indian Military Academy (IMA) in Dehradun today. This ceremony marked their integration into the esteemed ranks of the Indian Army. Lieutenant General MV Suchindra Kumar, GOC Northern Command, graced the occasion by taking the salute. He underscored the evolving nature of warfare, shaped by technological advancements and modern tactics. On this occasion, Gentleman Cadet Parveen Singh was bestowed with the prestigious Sword of Honor award. A total of 394 Gentleman Cadets, hailing from India and abroad, successfully completed their training, including 39 cadets from 10 friendly foreign nations.

In the Order of Merit, Gentleman Cadet Parveen Singh clinched the top spot, followed by Gentleman Cadet Mohit Kapari in the second position, and Gentleman Cadet Shaurya Bhatt secured the third position.

BANGLADESH PM ARRIVAL

Prime Minister of Bangladesh Sheikh Hasina has arrived in New Delhi for the swearing-in ceremony of Prime Minister Narendra Modi and Council of Ministers. She was received by Secretary (Consular, Passport, Visa and Overseas Indian Affairs) in the Ministry of External Affairs Muktesh Pardeshi on her arrival at the airport. External Affairs Ministry's spokesperson Randhir Jaiswal in a social media post said that the visit of visit of one of India's most valued partners will further strengthen India- Bangladesh close and deep-rooted bonds of friendship.

ODISHA-CM-SWEARING IN

In Odisha, all preparations are on for the swearing-in ceremony of the first BJP chief minister of the state on Monday. The ceremony will be held at the Janata Maidan in Bhubaneswar after the meeting of the BJP's legislature party scheduled on the same day morning. However, the BJP is yet to finalise the name of the new Chief Minister and actions have shifted to Delhi where the party's parliamentary board is likely to take a final call on it. The BJP's 78-member legislature party meeting has been convened to formally elect the leader in presence of two party central observers. Several names of Chief Minister probables are doing the rounds. Prominent among those are six-time MP and former Union Minister Jual Oram, senior BJP leader and MP Dharmendra Pradhan, newly elected MLAs Suresh Pujari, Mohan Charan Majhi and former Lieutenant Governor of Jammu and Kashmir and Comptroller and Auditor General of India Girish Chandra Murmu. The BJP and Prime Minister-elect and senior BJP leader Narendra Modi during its poll campaigns had promised that the new chief minister would be son of the soil. The BJP had a resounding victory in the Odisha Assembly elections by winning 78 of the 147 seats, leaving 51 for BJD, 14 for Congress and 4 for others

REV. PM- SWEARING-IN CEREMONY

Preparations are in full swing for the swearing-in ceremony of the new government at the Centre. President Droupadi Murmu has invited Prime Minister-designate Narendra Modi to form a new government. The swearing-in ceremony will be held at 7:15 PM tomorrow at Rashtrapati Bhawan. The President will be

administering the Oath of Office and Secrecy to Mr Modi and the members of Union Council of Ministers. Mr Modi met President Droupadi Murmu yesterday and staked claim to form a new government. Earlier, an NDA delegation led by BJP President JP Nadda also met the President and submitted a letter stating that Mr Narendra Modi had been elected leader of the BJP Parliamentary Party. Letters of support from NDA constituent parties were also handed over to the President. Speaking outside Rashtrapati Bhavan, Mr Modi stated that NDA will form a strong, stable and growth-oriented government. Mr Modi said the President has appointed him as Prime Minister-designate, and he has informed her that they are comfortable with the swearing-in ceremony being held on Sunday evening. He added that the Rashtrapati Bhavan will work out the rest of the details now and by then, the list of the Council of Ministers will be handed to the President.

(S/B PM )

Mr Modi said people have given NDA government one more chance and this 18th Lok Sabha is a House of new and youthful energy. He said his government will fulfill the hopes and aspirations of the people of the country.

The Prime Minister-designate said the stable government will prove beneficial for India and its economy, as well as the youth. He assured the nation that his government will not leave any stone unturned to develop the nation at a fast pace.

(S/B PM)

Our correspondent reports that several leaders from neighbouring countries have been invited to attend the swearing-in ceremony of Narendra Modi, who is set to become the Prime Minister for a third consecutive term. Leaders from India’s neighbourhood and Indian Ocean region will attend the ceremony as distinguished guests. Leaders have started arriving in New Delhi for the swearing-in ceremony.

The External Affairs Ministry said that President of Sri Lanka, Ranil Wickremesinghe, President of Maldives, Dr. Mohamed Muizzu, Vice-President of Seychelles, Ahmed Afif and Prime Minister of Bangladesh, Sheikh Hasina, Prime Minister of Mauritius, Pravind Kumar Jugnauth, Prime Minister of Nepal, Pushpa Kamal Dahal ‘Prachanda’ and Prime Minister of Bhutan, Tshering Tobgay will attend the ceremony. The Ministry further said that in addition to participating in the swearing-in ceremony, the leaders will attend a Banquet hosted by President Droupadi Murmu at Rashtrapati Bhavan tomorrow evening. The visit of the leaders to attend the swearing-in ceremony of Prime Minister Narendra Modi for

his third consecutive term is in keeping with the highest priority accorded by India to its ‘Neighbourhood First’ policy and Security and Growth for All in the Region-SAGAR vision.

Mr Narendra Modi will take oath as Prime Minister for the third consecutive term. The BJP led NDA has won 293 seats in the Lok Sabha elections and enjoys majority in 543 member House. Delhi Police has taken stringent measures to ensure safety and security during the event. It has prohibited flying of sub conventional aerial platforms including paragliders, paramotors, hang gliders, Unmanned Aerial Vehicles and hot air balloons over Delhi during the swearing in ceremony. The ban will remain in force for the next two days.

PM-DENMARK

Prime Minister designate Narendra Modi has condemned the attack on Denmark Prime Minister Mette Frederiksen. In a social media post, Mr. Modi said that he is deeply concerned by the news of the attack on Denmark Prime Minister. Prime Minister further wished for her good health. His statement comes after Danish Prime Minister was assaulted by a man in central Copenhagen on Friday evening.

REV NTA- NEET

The National Testing Agency, NTA has said that the whole process of the National Eligibility-cum-Entrance Test (NEET-UG) 2024 has been very transparent and the integrity of the examination throughout the country was not compromised. The examination was held on 5th of May and the result was declared on 4th of this month. Addressing media in New Delhi over the issues raised by the candidates regarding higher marks and number of toppers, Director General, NTA Subodh Kumar Singh said that there was no paper leak. He said, the issue concerning the NEET exam is related to six centres out of four thousand 750 centres and only one thousand 600 candidates who have lost their time due to wrong distribution of question papers. He said, a high powered committee has been formed to revisit the grace marks awarded to these candidates due to loss of time. DG, NTA Subodh Kumar Singh said that panel headed by a former UPSC chairman will submit its recommendations within a week and after that NTA will decide further. He also said that results of the affected candidates will not impact the admission process.

## T20 CRICKET WORLD CUP 2024

India and Pakistan are set for high-stakes clash in T20 World Cup 2024 tomorrow. Team India will face arch-rivals Pakistan in their second Group A match at the Nassau County International Cricket Stadium in New York. The match is scheduled to start at 8:00 PM IST, with live streaming and telecast available in India. India, led by Rohit Sharma, began their campaign with an emphatic eight-wicket win over Ireland. In contrast, Babar Azam's Pakistan suffered a surprising Super Over defeat to the USA in Dallas, making Sunday's match crucial for their progression to the Super 8 stage. The Nassau County pitch, known for its lateral movement and uneven bounce, could favor Pakistani seamers, potentially leading to a low-scoring encounter. The outcome of this high-pressure match could significantly influence the tournament's dynamics for both teams.

## CGI JAFFNA YOGA

The Consulate General of India at Jaffna in Sri Lanka organised on Thursday a special workshop on Therapeutic Yoga for healthy life. The workshop was held at the Chief Secretary auditorium in Jaffna. The event saw the participation of several dignitaries including Consul General of India, Sai Murali, as well as Chief Secretary, Northern Province, L. Ilaangovan among others. Taking to social media platform X, CGI Jaffna added that over 150 Sri Lankan officials participated and engaged in learning the therapeutic benefits of Yoga for a healthier life.